# 9

## మూల వాక్యము: యోహాను 4:20-24

# ఆచరణములో మార్పులపై ప్రశ్నలు

యేసు ఆదేశములను మార్చకుండినంతవరకు ప్రభురాత్రి భోజనపు ఆచరణను మార్పుచేసుకొనే హక్కు సంఘాలకు ఉన్నది. క్రొత్త నిబంధన బోధను మార్చి కలిపి లేదా తగ్గించేవారు యేసు ఆజ్ఞాపించినదంతటిని ఆచరించుటలో అతిక్రమించుచున్నారు (మత్తయి 28:20).

పునరుద్ధరణ ఉద్యమము ప్రారంభించబడుచున్నప్పుడు ప్రభురాత్రి భోజనపు ఆచరణలో ఎక్కువ సంఘాలలో ద్రాక్ష సారాయిని ఉపయోగించారు. పంతొంమ్మిదవ శతాబ్దపు చివరలో పాననిగ్రహ ఉద్యమము నిర్వహణ ప్రభావము మొత్తములలో మార్పువచ్చెను. అప్పటినుండి క్రీస్తు సంఘాలలో ద్రాక్షారసము మాత్రమే ఉపయోగించేవారు.

పునరుద్ధరణ ప్రారంభపు సంవత్సరాలలో ఎక్కువ క్రీస్తు సంఘాలలో ఒకే ఒక పాత్రను ఉపయోగించేవారు. పెద్ద సంఘాలలో రెండూ ఉపయోగిస్తూ సంఘానికి పంచుటకు ఒకటి అది ఖాళీ అయినప్పుడు నింపుటకు మరియొక దానిని ప్రారంభించిరి. అలేగ్జాండరు క్యాంబెల్ బోధించిన క్రీస్తు సంఘము బేతనిలోని వర్జినియాలో సత్తులోహంతో చేసిన రెండు పాత్రలు ద్రాక్షారసము పంచుటకు ఉపయోగించిరి. ఒక పాత్ర ఆడిటోరియంలోని ఒక వైపుగల మగవారికి, రెండోవది స్త్రీలకు ఉపయోగించిరి. పొగాకు నమిలే పురుషులు త్రాగిన పాత్రలో తర్వాత స్త్రీలు త్రాగుటకు ఇష్టపడేవారు కాదు.

క్షయవ్యాధి భయంకరముగా వ్యాప్తి చెందుటచేత, "అభివృద్ధి చెంది అనేక పాత్రలు ఉపయోగించుట ప్రారంభమై 19వ శతాబ్దంలో సంఘములో చిన్న చిన్న పాత్రలు ట్రేలలో[1] పంచుట వచ్చియున్నవి." క్షయ వ్యాధి వస్తున్నప్పటికి దానికి భయపడక కొన్ని సంఘాలు దేవునియందు విశ్వాసముంచుచు జబ్బుపడకుండ ఆయన కాపాడుతాడని ఒకే పాత్రను కొనసాగించినవి.

### ఒకే ఒక పాత్ర ఉండుట గురించి ఏమిటి?

"ఈ గిన్నె మీకొరకు చిందించబడెను" అని యేసు చెప్పెను (లూకా 22:20). గ్రీకు వ్యాకరణము ప్రకారము ఏమి "చిందించబడెను." "గిన్నె" చిందించబడెను. యేసు రక్తమును సూచించు గిన్నెలోనిది కాదు. వ్యాకరణము ప్రకారము [చిందించబడినది] *potērion* అను వాక్యము [గిన్నె] కాని, పదముల అర్థము ప్రకారము అది రక్తమును తెలుపుతుంది.[2] ఈ వాక్య భాగములో అపొస్తలులు త్రాగిన గిన్నెలోనిది కాదు. ఆయన సిలువమీద చిందించబడింది యేసు యొక్క రక్తమని అర్థం.

పౌలు కొరింథీయులకు వ్రాసినప్పుడు పాత్రలోని వాటిని గురించి తెలిపాడు. అక్షర్థామైన గిన్నె కాదని "పాత్రలోనిది త్రాగుడి" అని చెప్పాడు (1 కొరింథీయులకు 10:21; 11:25–28). అక్షరార్థమైన భౌతిక పాత్రను ఎవరు త్రాగరు. "పాత్ర" లేదా గిన్నె అనునది అలంకార

భాష. “అతడు పళ్ళెం తిన్నాడు” అని చెప్పినప్పుడు పళ్ళెములోని మొత్తాన్ని తిన్నాడు అని అర్థము. మరొక ఉదాహరణ, “బాబు సీసాను త్రాగాడు” అంటె వాస్తవంగా సీసాను త్రాగాడని అర్థము కాదు కాని సీసాలోని పాలు త్రాగాడని అర్థము.

యేసు “ఈ గిన్నె” అని తెల్పినప్పుడు ఆయన చేతిలోని ఆ గిన్నెలోని దానిని గురించి చెప్తున్నాడు (లూకా 22:20; 1 కొరింథీయులకు 11:25). ఆయన పాత్రలోనిది గాక పాత్రను గురించి చెప్పినట్టయితే అప్పుడు ఒకే ఒక గిన్నె ఉపయోగించవలసి ఉంటుంది. ప్రపంచములో ఉన్న ప్రతి సంఘము యేసు చేతిలో ఉన్న గిన్నెను ప్రభు రాత్రి భోజనము ఆచరించుటకు ఉపయోగించబడవలసియుండేది.

ఇక్కడ ““ప్రభువు పాత్ర” ఇంకను ఒక గిన్నె కాదు. 1 కొరింథీయులకు 10:21లో “దయ్యముల పాత్ర” కూడ ఒకటి కాదు. ఈ వాక్యభాగము పాత్రలోనిది త్రాగుట గురించి మరియు ప్రత్యేకించి ఒక పాత్రలోనిది త్రాగుట గురించి కాదు. అన్య దేవతలను ఆరాధించేవారు త్రాగే పాత్రలోనివాటిని గురించి, కాని దయ్యములను ఆరాధించుటకు ఉపయోగించే పాత్రను గురించి కాదు. అలాగే ప్రభువు పాత్ర అనేది పానీయము. పాత్రలోనిది – ప్రపంచ వ్యాప్తముగా క్రైస్తవులు ఉపయోగించేది, మరియు పాత్ర కాదు.

“గిన్నె” అని చెప్పుటచేత గిన్నె కాకుండ ద్రాక్షారసము అని యేసు అర్థము చెప్పినట్లయితే అప్పుడు అపొస్తలులు దానిని అనగా ద్రాక్షారసము త్రాగవలసినవారైయున్నారు. మనము ద్రాక్షారసము త్రాగునప్పుడు, సువార్తలలో తెలిపిన నిబంధన సంబంధమైన రక్తమును యేసు రక్తమును మనము జ్ఞాపకము చేసుకుంటాము (మత్తయి 26:28; మార్కు; 14:24; లూకా 22:20).

దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన మొదటి నిబంధన జంతువుల రక్తముతో ప్రతిష్ఠించబడినది (హెబ్రీయులకు 9:18). యేసు రక్తము కొరకైన ద్రాక్షారసము, క్రొత్త నిబంధనను ప్రతిష్ఠించినది.

ప్రభువు “పాత్ర,” గిన్నెలోని ద్రాక్షారసము, అందరికి, అన్నికాలానికి ఒక పాత్రయై ఉండెను. యాకోబు బావిలోని నీళ్ళు తాగ్రువారు (యోహాను 4:12) శతాబ్దాల తరబడి పాత్రలతో బావిలోనుండి నీరు తోడినట్లు (యోహాను 4:12), అలాగే యేసు గిన్నెలోనివి త్రాగుటకు అనేక పాత్రలు అవసరము అని ఒక్కొక్కరికి ఒకటి లేదా సంఘమంతటికీ ఒకటి యుండవచ్చును.

సంఘము ఒకే ఒక పాత్రలో త్రాగుటకు ప్రాధాన్యత ఇచ్చినట్లైతే హాని ఏమియూ లేదు, కాని ఒకే పాత్రలోనిది త్రాగాలని (డిమాండ్) గట్టిగా కోరడం, ఈ విషయం మీద భేదములు కల్గించుట హాని కల్గించును, క్రొత్త నిబంధన గాని “ఒకే పాత్రతో అందరు త్రాగాలి” అని తెలిపినట్లయితే, అప్పుడు ఒకే ఒక పాత్ర ఉపయోగించాలి. ఎన్ని పాత్రలు అనే నియమాలు లేనందున ఆ విషయం ఆయా సంఘాలకు విడిచిపెట్టబడింది.

## ఒకే ఒక ఆహారము లేదా రొట్టె ఉండుట గురించి ఏమిటి?

యేసు “ఒకే శరీరము” మరియు అన్ని సంఘాలను కలిపి ఒకేఒక “సంఘమును” కల్గియున్నాడు గనుక, “ఒక శరీరము” ఏదైన ఒక స్థానిక సంఘమునకు ఉపయోగించినదికాదు కాని ఆయన సంఘాలన్నిటిని కలిపి ఉపయోగించబడినది. 1 కొరింథీయులకు 10:16,

17లో పౌలు “ఒక రొట్టెను” అనగా అక్షరార్థముగా ఒక రొట్టెను ఒక శరీరము, సంఘము పంచుకోవాలని చెప్పడం లేదు. దానికి బదులుగా ఒక ఆహారము అనేక రొట్టెలుగా ప్రపంచ వ్యాప్తముగా విస్తరించబడిన సంఘమైన ఆయన శరీరము. R. C. H. Lenski ఈ వ్యాఖ్యానముతో ఏకీభవించాడు, “క్రైస్తవ్యమును ఆచరించే సమస్త దేశములో ఉపయోగించే రొట్టెను గురించి ఆయన మాట్లాడుతూ, ఈ రొట్టెనంతటిని ఆయన ‘ఒక రొట్టె’ [*eis artos*] అన్నాడు.”[3]

దేవుడు ఒకటి లేదా ఎక్కువ రొట్టెలు లేదా గిన్నెలు అనేదానిని ప్రత్యేకంగా కోరలేదు గనుక, సంఘాలు ఎన్నుకోవచ్చును. రొట్టె మరియు ద్రాక్షారసము అవసరమైయున్నవి. ఒక రొట్టె మరియు ఒక పాత్ర అనేవి కాదు. యెరూషలేము సంఘము (అపొస్తలుల కార్యములు 2:41; 4:4). సొలొమోను మంటపము వద్ద కూడిన (అపొస్తలుల కార్యములు 5:12) వేలమందికి చాల పెద్ద రొట్టె మరియు వికృతమైన లేదా విపరీతమైన పాత్ర అవసరమై యుండేది.

అలాగే యేసు ప్రభువురాత్రి భోజనమును స్థాపించినప్పుడు అపొస్తలులు ప్రతి ఒక్కరు ఎవరి పాత్రలో వారు త్రాగిరి. పస్కా పండుగలో వారి వారి పాత్రలను ఉపయోగించడం వాడుక, ఈ సందర్భముపై ఆధారపడి యిది న్యాయమైన ముగింపును ఇచ్చునట్లు కన్పిస్తుంది.

### ప్రభువు రాత్రి భోజనపు కార్యక్రమములో పాడుట గురించి ఏమిటి?

ప్రభువు రాత్రి భోజనపు సమయంలో కొన్ని సంఘాలలో పాడే అలవాటున్నది. దీనిని గురించి రెండు విషయాలను పరిశీలించి కనుగొందాం.

మొదటిగా, పౌలు ఒకేసారి ఒకరికంటే ఎక్కువమంది మాట్లాడుట అనుమతించలేదు (1 కొరింథీయులకు 14:27–30). “వంతుల చొప్పున” మాట్లాడవలెనని చెప్పాడు. ఈ చర్చను ముగిస్తూ “సమస్తమును మర్యాదగాను, క్రమముగాను జరుగనియ్యుడి” (1 కొరింథీయులకు 14:40) అని వ్రాశాడు. మాట్లాడేవారు ఒకరి తరువాత ఒకరు మాట్లాడవలెను అనేది మాత్రమే కాదు గాని “సమస్తమును” క్రమమైన విధముగా జరుగవలెను. “క్రమమైన” అనునది “*taxis*” అనగా “వరుసలో జరిగే” కార్యములు లేదా “కృత్యములు,” ఒక దానితో తరువాత మరొకటి *“నిర్ణయించబడిన ఒకదాని తరువాత ఒకటి”* మరియు రెండు ఒకేసారి జరుగకూడదు.[4] మన ఆరాధన క్రమముగా ఉండాలి. ఒకటి మరొక దానిని భంగపరచకుండుటకు క్రమమైన ఆచరణ యొక్క ఉద్దేశము. ఒక వ్యక్తి బిగ్గరగా ప్రార్థించునప్పుడు మరొక వ్యక్తి ప్రసంగిస్తూంటే సభ్యులు ప్రార్థన మీదగాని ప్రసంగం మీద గాని శ్రద్ధవహించుట కష్టమౌతుంది.

రెండవది, ప్రభువు బల్ల సహవాస కార్యక్రమము జరుగుతున్నప్పుడు పాటపాడితే సొంతగా ధ్యానించుటను అడ్డగిస్తుంది. ఆరాధకుడు పాటలోని పదాలపై మరియు అతను యేసుతో బాంధవ్యము మీద శ్రద్ధవహించుట కష్టతరమవ్వ వచ్చును. రెండూ ఒకేసారి జరుగుటకంటె ప్రభువు భోజనమునకు ముందు పాటలు పాటవచ్చును లేదా తర్వాత పాడవచ్చును.

రొట్టె అందించునప్పుడు మరియు ద్రాక్షారసము అందించుచున్నప్పుడు వాటికొరకు ఒకే ప్రార్థన చేసినట్లు మరియు పాటపాడినట్టు ముందుగా సూచింపబడలేదు. రెండు ప్రార్థనలు, ఒకటి రొట్టె అందించుటకు ముందు, మరొకటి ద్రాక్షరసము అందించుటకు ముందు యేసు ఉదాహరణను అనుసరించాలి మరియు మనము భుజించి, పానము చేయునప్పుడు ఆయన

మరణము పై ధ్యానము ఉంచాలి.

### "ప్రేమవిందు" కలిగియుండుటను గురించి ఏమిటి?

లేఖనాలలో ఒకేఒక రిఫెరెన్స్ యూదా 12లో ప్రేమ విందు ఉన్నది. దానిని ఎలా, ఎప్పుడు, ఎక్కడ ఆచరించారో క్రొత్త నిబంధనలో సమాచారం ఇవ్వబడలేదు. మొదటి శతాబ్దపు క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనమును ఆదివారము ఉదయం సాధారణముగా పనులకు వెళ్ళబోయేముందు మరియు మరలా కలసి సాయంత్రపు భోజనమును చేసేవారని రెండవ శతాబ్దపు రచయితలు చెప్పారు.

> సాయంత్రపు రోజున కూడుతున్నది, సాయంత్రము భోజనముకొరకని అనుకొనవచ్చును. ఈ భోజనము బహుశ "ప్రేమవిందు" (లేదా *అగపే* యూదా 12) సాయంత్ర సమయాలలో రోజు చేసే ముఖ్యమైన భోజనము[5] అయియుండవచ్చును.
>
> ఈ భోజనము ప్రభువు రాత్రి భోనమునకు సంబంధించే అవకాశం లేదు, ఇది ప్రభువు రాత్రి భోజనమునకు ప్రతికూలముగా ఉంది. ఈ సమయంలో సహవాసపు భోజనపు భాగముగా ఉన్నది.[6]

బహుశ క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనమును, సాధారణ భోజనముతో కలిపి ఆచరించారని చాలా ముందటి సంఘ చరిత్రలో Everett Ferguson వ్రాశాడు. "*Didache*లోని క్రైస్తవులు ఆచరించే మహా ప్రసాదము (ప్రభువు రాత్రి భోజనము) సాధారణ భోజనముతో కలిపి నిశ్చయించినట్లు తెలుస్తుంది. ఇది తొలి సంఘపు ప్రారంభ దినములలో సాధారణ నిశ్చయమైయుండొచ్చును."[7]

Philip Schaff ఇదే ఆలోచనను తెలిపాడు:

> మొదటిగా సంస్కారము (ప్రభువు రాత్రి భోజనము) *ప్రేమ విందు*తో కలిసినది, మరియు తర్వాత సాయంత్రము యేసు ఆయన శిష్యులతో చేసిన రాత్రి భోజనమును గుర్తుగా ఆచరించబడేది. కాని రెండవ శతాబ్దపు ప్రారంభములో ఈ రెండు అభ్యాసములు వేరుచేయబడెను, మరియు ప్రభువు రాత్రి భోజనమునకు ఉదయమున, ప్రేమవిందు సాయంకాలమునకు స్థానము కల్పించిరి.[8]

Ferguson లేదా Schaff గాని అపొస్తలులు, లేదా ఇతర ప్రేరేపించబడిన మనుష్యులు, ప్రభువు రాత్రి భోజనము మరియు ప్రేమవిందు ఒకే సమయంలో ఒకే స్థలంలో అధికారముతో ఆచరించునట్లు వ్రాత పూర్వకమైన పత్రమును అందించలేకపోయారు. ప్రభువు రాత్రి భోజనమునకు మరియు సాధారణ భోజనమునకు మధ్యన స్పష్టమైన విభేదం (వ్యత్యాసము) ఉండాలని పౌలు బోధించాడు (1 కొరింథీయులకు 11:20-26, 33, 34), ప్రభువు రాత్రి భోజనముతో కలిపి సాధారణ భోజనము చేయాలనేది మానవ ఆలోచనయేగాని దైవికమైన ఆలోచన కాదని దాని అర్థమైయుండాలి.

ప్రభువు రాత్రి భోజనము సాధారణ భోజనమునుండి వేరుగా ఉండాలని 1 కొరింథీయులకు పౌలు బోధలు స్పష్టముగా తెలుపుచున్నది. క్రైస్తవులు ఇంటివద్దనే వారి భోజనము చేయాలని ప్రభువు రాత్రి భోజనముతో కలపి కాదని ఆయన వ్రాశాడు. "ఇదేమి? అన్నపానములు పుచ్చుకొనుటకు మీకు ఇండ్లు లేవా? దేవుని సంఘమును తిరస్కరించి

పేదలను సిగ్గుపరచుదురా?" (1 కొరింథీయులకు 11:22ఎ); "మీరు కూడివచ్చుట శిక్షావిధికి కారణము కాకుండునట్లు, ఎవడైనను ఆకలిగొనినయెడల తన యింటనే భోజనము చేయవలెను" (1 కొరింథీయులకు 11:34ఎ).

క్రైస్తవులు ఉదయపు ఆరాధనను చేసి, తర్వాత సాధారణ భోజనము కొరకు సాయంత్రం కూడేవారు ... అని Pliny the Younger's letter to Trajan పత్రికలో చెప్పాడు. క్రైస్తవులు నియమించబడిన దినాన (ఆదివారము) సూర్యోదయాన కూడారు ... సాధారణ మరియు సాధువైన ఆహారము భుజించుటకు (అగాపే).[9] తదుపరి (సాయంత్రమున) మరల వారు సమావేశమైరి.

మొదటి శతాబ్దములో రాత్రిభోజనము మరియు ప్రేమ విందు ఒకే రోజు ఆచరించబడినట్లయితే, వారు రోజు ఒకే కాలములో తినలేదు. ప్రభువు రాత్రి భోజనముతో కలిపి ప్రేమ విందు చేసుకొనుటకు క్రైస్తవులకు ఏ దేశము ఇవ్వబడలేదు. ప్రభువు రాత్రి భోనముతో కలిపి సాధారణ భోజనము లేదా ప్రేమవిందు చేసుకొనుట తప్పు అవుతుంది.

పస్కా భోజనమును అనుసరించుచు ప్రభువు రాత్రి భోజనము స్థాపించబడినప్పటికి, దానితోపాటు కలిపి సామాజిక భోజనమును చేయాలని యేసు ఉద్దేశించాడని ఇది నిరూపించదు. పస్కా జ్ఞాపకార్థపు భోజనము, నిబంధన భోజనము కాదు.

I. Howard Marshall యూదుల *కిద్దుష్* లేదా దీవెన భోజనము గురించి సూచించాడు,

> అప్పుడు చేసిన సూచన ఏమనగా ఈ రకమైన భోజనము కిద్దుష్ [*kiddush*] ప్రభువు రాత్రి భోజనమునకు నమూనా కల్పిస్తుందని. ఏమైనప్పటికి, వేరు వేరు పండితులచే అది నొక్కి చెప్పబడినది ఏమనగా, యూదుల *haburoth* భోజనము ఏమి జరిగినను అది ఏ విధముగానైననూ యూదుల భోజనమునకు వేరుగా ఉన్నదనే ఋజువు లేదు, మరియు అందువలన ఈ ప్రభువు రాత్రి భోజనపు పుట్టుకను గురించిన లక్షణముల వివరణ చర్చనుండి కొట్టివేయాలి.
>
> కానీ యేసు రాత్రి భోజనము *kiddush* దీవించు [blessing] అనే సిద్ధాంతము అసాధ్యము ఎందుకనగా సబ్బాతుకు కొంచెము ముందు, లేదా విందు దినము వంటిది సాధారణ యూదుల విందు దినము వంటి సాధారణ యూదుల భోజనము గాక కిద్దుష్ భోజనము వంటి భోజనము లేదు, మరియు సబ్బాతు కిద్దుష్ మన కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రము జరుగుతుంది, అట్లుండగా, యేసు రాత్రి భోజనమును గురువారం సాయంత్రం జరిపాడు. సాధారణ రాత్రి భోజనపు పండుగకు ముందు గురువారం సాయంత్రం ప్రత్యేక పస్కా కిద్దుష్ సిద్ధాంతము కూడ ఒక భ్రాంతియే.[10]

యెరూషలేములోని సంఘము సొలొమోను మంటపములో సంఘముగా కూడి యుండవచ్చును (2:46ఎ; 5:12బి). వారు "రొట్టె విరుచుటను కొనసాగించిరి" (అపొస్తలుల కార్యములు 2:42, 46బి). వారు *"రొట్టె విరుచుటలో"* ఎడతెగక ఉండిరి. " 'రొట్టె విరుచుట' అను పదములను ఆరాధనలో బోధించుట, సహవాసము, మరియు ప్రార్థన క్రమము (వరుస) ఇమిడి ఉన్నాయి. అందువలన ఆ పదమును పరిశుద్ధ భోజన సహవాసము జరుపుటను వర్ణిస్తుందని మనము అర్థము చేసుకుంటాము."[11]

సంఘములన్ని సాధారణ భోజనమును వారి ఇండ్లల్లో చేశారు. ప్రభువు రాత్రి

భోజనముతో కలిపికాదు. లూకా గ్రీకులో సూచించినట్లు, “యెరూషలేములో విశ్వాసులు ఈ భోజనమును ‘ప్రతి దినము’ అనుభవించిరి (46ఎ వచనం), ఆ ప్రకారముగా, మనము సాధారణ భోజనమునుండి ప్రభువు రాత్రి భోజనము ఆచరించుటను వేరుచేయాలి.”[12] ప్రభువు శరీరము యొక్క మొదటి స్థానిక సంఘము, యెరూషలేము సంఘము, ప్రేమవిందు లేదా సాధారణ భోజనమును ప్రభువు రాత్రి భోజనముతో కలుపలేదు అనే సాక్ష్యము బలమైనది.

## ప్రభువు రాత్రి భోజనమునకు సంబంధించి కాళ్ళు కడుగుట గురించి ఏమిటి?

కొందరు ప్రభువు రాత్రి భోజనముతో పాదము కడుగుటను కలుపుతారు. పాదములు కడుగుట మత సంబంధమైన ఆచారము కాదు. కానీ మురికి పాదములు కడుగుట వినయముగల పరిచర్యను వ్యక్తపరచుట. నిష్కపటమైన విధవరాలు యితర పరిచర్యలు చేసినవారిలో సంఘముచే యోగ్యముగా ఎంచబడిన పరిశుద్ధుల పాదములు కడిగెను (1 తిమోతి 5:10). ఇది వినయపు పరిచర్య కార్యము మరియు ఆతిథ్యమైయుండెను, ఆరాధన కార్యము కాదు.

పాదములు కడుగుట ఆరాధన కార్యముగా ఆచరించవలసియున్నయెడల, ఎవరికి, ఎలా, మరియు ఎప్పుడు దీనిని ఆచరించాలో బోధించకుండా క్రొత్త నిబంధన చెప్పక ఉండినట్టయితే, దీనిని చేయకుండుట, ఆరాధన కార్యక్రమము కాక మరియు యేసు మనస్సులో ఉన్న హీనమైన సేవకు ఉదాహరణయై యుండేది.

“నేను *ఏమి* చేశానో అది మీరు కూడ చేయాలని నేను మీకు ఉదాహరణను ఇచ్చానని” యేసు చెప్పలేదు. “కాని [*kathos,* “మాదిరిని”] [నేను చేసినలాగుననే]” (యోహాను 13:15). ఆయన తన శిష్యులు ఇతరులను సేవించునట్లు బోధించుచు ఆయన వినయముగా వారి పాదములు కడుగుట ద్వారా వారికి సేవ చేసెను. అలాంటి సేవ, పాదములు కడుగుటను చేర్చుతుంది కాని దానికి మాత్రమే పరిమితి కాదు.

## ముగింపు

యేసును సంతోషపరచాలని అనుకునేవారందరు శ్రద్ధగా ఆయన వాక్యమును ధ్యానించాలి మరియు జాగ్రత్తగా దాని ద్వారా జీవించాలి. ఇది క్రైస్తవ జీవితము యొక్క ప్రతి విషయానికి ప్రభువు రాత్రి భోజనము ఆచరించుటతో కలిపి అన్వయించబడుతుంది. క్రైస్తవ యుగములో ఉన్న ప్రతివాడు ఆయన వాక్యముచే తీర్పు తీర్చబడతారు (యోహాను 12:48), అభిప్రాయములు, ఆచారములు, మరియు మానవ బోధల ద్వారా కాదు.

---

సుచనలు

[1]Paul M. Blowers and Byron C. Lambert, *The Encyclopedia of the Stone-Campbell Movement,* ed. Douglas A. Foster, Paul M. Blowers, Anthony L. Dunnavant, and D. Newell Williams (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2004), 491. [2]J. Reiling and J. L. Swellengrebel, *A Translator's Handbook on the Gospel of Luke* (New York: United Bible Societies, 1971), 688. [3]R. C. H. Lenski, *The Interpretation of St. Paul's First and Second Epistle to the Corinthians* (Columbus, Ohio: Wartburg Press, 1946), 412. [4]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick W. Danker

(Chicago: University of Chicago Press, 2000), 989. [5]Everett Ferguson, *Early Christians Speak* (Abilene, Tex.: Biblical Research Press, 1981), 84; Pliny *Letters* 10.96. [6]Ferguson, 85. [7]Ibid., 99. [8]Philip Schaff, *History of the Christian Church*, vol. 1 (New York: Charles Scribner and Co., 1869), 395. [9]Ibid., 382. [10]I. Howard Marshall, *Last Supper and Lord's Supper* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1980), 20.

[11]Simon J. Kistemaker, *New Testament Commentary,* Exposition of the Acts of the Apostles, (Grand Rapids, Mich.: Baker Book House, 1990), 111. [12]Ibid., 113.

---

**"నిబంధన భోజనము" ప్రభువు రాత్రి భోజనముతో సంబంధము కలిగియున్నదా?**

కొందరు దేవునితో నిబంధనను స్థిరపరచినట్లుగా పాత నిబంధనవైపు వెనుకకు చూచి నిబంధన భోజనపు ఉదాహరణను ప్రభువు రాత్రి భోజనముతో కలిపి భుజించుతారు. భోజనము చేయుట ద్వారా మానవ నిబంధనలు చేస్తారు. వారు సమాధానపడ్డారని చూపించుటకు అబీమెలెకు మరియు ఇస్సాకు కలసి భోజనముచేసి వారు వారి విభేదములనుండి సమాధానపడ్డారని తెలుపుటకు మరియు నిబంధనను బట్టి వారు స్నేహ భావముతో ఉన్నారని వారు తెలిపారు (ఆదికాండము 26:26–31). యాకోబు మరియు లాబాను రాళ్ళను పోగుచేసి కుప్పగాపోసి వారి నిబంధనకు గుర్తుగా చేసుకొని యుండిరి. దీనినను‌సరించి యాకోబు బలి అర్పించెను, లాబాను మరియు యాకోబు ఇద్దరు వారి బంధువులతో కలిసి భుజించిరి (ఆదికాండము 31:44–54).

"దూరమునుండి సాగిలపడుటకు" (పూజించుటకు) మోషేను, అహరోనును, నాదాబును మరియు అబీకును డెబ్బదిమంది పెద్దలను దేవుడు పిలిచెను (నిర్గమకాండము 24:1); కాని ఇది నిబంధనకు సంబంధించినదని బైబిల్ రికార్డునందు ఏదియూ సూచించదు. నిబంధన స్థాపించిన తరువాత ప్రభువు ఎదుట పర్వతం మీదికి వెళ్ళిరి, అన్నపానములు పుచ్చుకొనిరి (నిర్గమకాండము 24:3–11). దీనిని అనుసరించి, మోషే మరియు యెహోషువ ఒంటరిగా కొండమీదికి వెళ్ళెను, మరియు నిబంధన రాతిపలకలమీద వ్రాయబడిన పది ఆజ్ఞలను తీసుకొనెను (నిర్గమకాండము 24:12–18; 34:27, 28).

ఇశ్రాయేలీయులందరు తినుటకు మారుగా, పెద్దలు మాత్రమే భుజించిరి, వారు ఈ కార్యమును ఒకే ఒకసారి చేసిరి. భోజనము నిబంధనతో కలిపినట్లయితే, ఇశ్రాయేలీయులందరిని నిబంధన చేర్చినట్లయితే, వారందరు ఎందుకు భుజించలేదు?

నిబంధన ఇవ్వబడినప్పుడు మోషే రెండుసార్లు 40 పగళ్ళు, రాత్రులు భోజనము చేయకుండ ఉపవాసముండెను (నిర్గమకాండము 34:27, 28; ద్వితీయోపదేశకాండము 9:9, 11, 18, 25). క్రొత్త నిబంధనతో ఉపవాసము యుండాలని ఇది సూచిస్తుందా?

నిబంధనను ప్రతిష్ఠించినప్పుడు భోజనమును సంయోగము చేసియున్నట్లైనయెడల, ప్రభువు రాత్రి భోజనములో భాగముగా భోజనము చేయుటకు యేసు ఏర్పాటు చేశాడని ఇది నిర్ధారించదు. అలాగని లేఖనములో ఏదీ బోధించదు. యేసు మరియు అపొస్తలులు ఆయన ప్రభువు రాత్రి భోజనమును స్థాపించుటకు "ముందు" పస్కా భోజనము చేసిరి; కాని తరువాత వారు భోజనమును చేయలేదు, వెంటనే వారు ఒలీవల కొండకు వెళ్ళిరి (మత్తయి 26:30; మార్కు 14:26; లూకా 22:39). మరుసటి దినమువరకు నూతన నిబంధన యేసు రక్తముతో ప్రతిష్ఠించబడలేదు.[1]

సారాంశములో, కొన్ని మానవ నిబంధనలలో భోజనముతో సంబంధము కల్గియున్నట్లుగా ప్రభువు రాత్రి భోజనముతో కలిపి భోజనము చేసినట్లుగా నిరూపించలేవనేది సత్యము. (1) దేవుడు చేసిన నిబంధనలలో భాగమైయుండెనని ఏ భోజనము కడపటిగా నిరూపించలేదు. (2) మొదటి నిబంధన ఇవ్వబడినప్పుడు, ప్రజలందరు కాదు, పెద్దలు మాత్రమే భుజించిరి. (3) నిబంధనతో కలిపి ఏ భోజనము చేసియుండలేదు. (4) పస్కా భోజనము నిబంధనతోగాని ప్రభువు రాత్రి భోజనముతో గాని భాగమై యుండలేదు. (5) ప్రభువు రాత్రి భోజనముతో నిబంధన భోజనమును వెంబడించి తిన్నట్లు ఉదాహరణ లేదా బోధ గాని ఇవ్వబడలేదు. (6) నూతన నిబంధనను ప్రతిష్ఠించుటకు – యేసు రక్తము అర్పించబడెను – మరియు ఏ భోజనము చేయలేదు. (7) పాత మరియు క్రొత్త నిబంధనలు రక్తముతో ప్రతిష్ఠించబడెను కాని సంఘముల లేదా సమాజముల భోజనముతో కలిపి కాదు (నిర్గమకాండము 24:7, 8; హెబ్రీయులకు 9:15–17). (8) పౌలు వ్రాతలు మరియు ప్రారంభ సంఘ చరిత్ర తెలిపేదేమనగా, ప్రభువు రాత్రిభోజనముతో సంయోగం చేసి (సాధారణ) భోజనము చేయకూడదు.

---

సూచన

[1]కొన్ని దేవుని నిబంధనలు సూచనలను అనుసరించాయి, కాని అవి భోజనముతో సంబంధం కలిగియుండలేదు (ఆదికాండము 9:11–17; 15:18; 17:2–21; లేవీయకాండము 2:13; నిర్గమకాండము 25:11–13; ద్వితీయోపదేశకాండము 29:1; కీర్తనలు 89:3, 4).